
# రాంగ్ సైడ్




పోలీసెంకటసామి అసలు పోలీసు జవాను సయ్యుండేవోడు కాదు.

'నా బూమిసెక్క సరింగా సూసుకుంటే నాకీ అణా పరక ఉజ్జోగాలు సేసే కరమమేంటి? మా బాబు సక్కా ఎవసాయం సేసి బంగారం ఏటి? మేలిమి బంగారం పండించేవోడు. ఎంత బంగారం పండించేసినా దరువు వొడ్డీకి తెచ్చిన అప్పు తీరసడాని కెల్లి ఆ లెక్కలాక్క ఆ సావుకోరెంత సెప్తే అంతా సేతిలో ఎట్టి సొచ్చేవోడు. అంచేతన నా కొడుక్కి నాలుగచ్చరమ్ముక్కలూ, అణా సైటలు గుణకారా లొచ్చేస్తే బాగున్నని బళ్ళో సదవేసినాడు. మరైతే అంతటోట్టి మా బాబు ఊరుకుండా? లెక్క లొచ్చేస్తే ఏటి, సావుకోరు బాడిస రికం సెయ్యాలేటి నా లాగా, ఎలాగా సదుంకుంటుండు, మంచి ఉజ్జోగం సేస్తే సూడాల అనుకుండు మా బాబు. అద్గదీ సంగతి. నా సుజ్జోగంల పడిపోన్ను...' అంటాడు ఎంకటసామి. కాసస్తమానం తన పొలాలూ, పంటల మీదే ఉంటాది అతని ధ్యాసంతా.

'లేపోతే ఏంటండీ ఎదవుజ్జోగం? ఎంత సేసినా ఎదవన్నరెదవ సాకిరిస్నా. సర్వీసు టయామంలో సేసుకున్న పాపప్పనులూ మిగుల్తయ్యి గానీ కాస్తా బవుంటడంటండీ. జవాన్నయితే ఏడ్డాక్కీ, ఏడ్డాసైతే ఎస్సయ్‌కీ, ఎస్సయ్‌నైతే సర్కిలుకీ... ఆ ఉజ్జోగమే వొస్తే ఎస్పీకీ బాడిసరికం సెయ్యడమే కదండీ! మా బాబన్నట్టు బాడిసరికం సెయ్యమని మా మొకాల్న రాసుందేంటో!'

బీట్లో నిలబడుండగా వానొచ్చిందంటే— 'మడి కట్టుంటాది కావాల... వారు పోయిందీస్తే బావుణ్ణు... ఎస్సయ్ నడగాల సుందరపేటేప్పు కేం సెయ్యమని' అనుకుని, వర్షం తగ్గేక అట్నుంచి వచ్చే బస్సుకు స్టాపు బోర్డు చూపించేస్తాడు. "ఈడి మామూలు ఆ పావల్డబ్బులూ తడిపేస్తే గాని కంటి క్కనసుకు రాదు గావాల" అని తిట్టుకోబోయే డ్రెవరు— "మన కేపాటో సుంటాది?" అనడిగే జవాన్ను చూసి విస్తుపోతాడు.

ఉదయాన్నే పడ్డ వర్షం చూసి పోలీసెంకటసామికి సుందరపేట వెళ్ళాల్సిన పనను తిరుగు బస్సులో ఇంటి కొచ్చి సింది. ఆ వెంటనే ముఖం మాడిపోయింది కూడా. బీట్లో నిలబడ్డాడే కాని, ఇంతకు ముందులాగ బస్సు డ్రైవర్ని "ఏపాటోనని" అని అడగలేదు.

దాని క్కారణం ఎంకమ్మ.

పోలీసెంకటసామికి పెళ్ళాం లేదు. దానికి పిల్లల్లేరు. కాని, పిల్లలున్నారు.

ఎంకమ్మకి మొగుళ్ళేడు. ఆడికి పిల్లల్లేరు. కాని, దీనికి పిల్లలున్నారు.

దమ్మ్మ లవుడూంటే ఎంకమ్మ ఒళ్ళంతా చూసేవాడు ఎంకటసామి. సదుం పీకి ఒక్కసారి ఎంకమ్మ నిలబడి ఎంకటసామిని చూసి నవ్వేసుకుండేది. ఆ పైన కలుపుతటకి గట్టుమీద కూర్చుని ఎంకటసామీ, గట్టు కింద కూర్చుని ఎంకమ్మా, ఇజానారంలో "సేవలూ— సెప్పికన్నా సినేమాం కాణ్ణుంచి మొదలెట్టి తను పట్టేస ఒంకుమూంటు కేసుల వరకూ చెప్పేసేవోడు ఎంకటసామి. కాని, ఎంకమ్మ నాలుగు కలుపుమొక్కల్ని పీక్కపోయినా పట్టించుకునేవోడు గాదు. ఆ మాదటి కోతం కొచ్చినాడు వనే స్వయంగా ఎంకటసామి చుట్టకి అగ్గిపెట్టితో నిప్పంటించేది పగలు, వాడి పక్క చుట్టకి తలగడయ్యేది రాత్రి.

కానిన్నాళ్ళ కంతా తల్లకిందులై పోయింది.

'సుందరపేటకేసూ, సుందరపేట కేంపూ అనేసరికి పుత్తై పోతం నేటి ఎంకటసామి అన్నెప్పి కన్నేసి నాడు గావాల. ఎస్సయ్ నా కొడుకు. ఈ కన్నెరమీదే సుందరపేట దొమ్మీకేసుకు ఈ జవా నెంకటసామి నెయ్యడమే గాకుండా తనే టే కస్సు చేయిస్సేడు. అక్కడొచ్చింది తంటా, మా ఏడ్డస్నట్టు నా సెయ్యలేపాటి లే దాడి సర్వీసు. అయితే వేంటి? ఎస్సయ్‌గాడంటే ముప్పయ్యేడేళ్ళ కుర్ర తనపూ. ఎర్రగా బుర్రగా ఉండే మొకమూ. ఎంకమ్మ ముండ ఎలాగ్గ పడిపోయిందో ఆడి బుట్టల. అవున్లే. నా ముఖం సూసి అవ్వాడి దానికింకా నాతో ఏటుంది! అవెమ్మారికి మొక్కుకుని అవెమ్మారి జా ము సి ల్దా కొ డు కు పోలీసేషం ఏసినట్టుంటాడేమో తను దాని కళ్ళకి! అయితే మాత్రం ఏటి ఇద్దరు పిల్లల్ని తన కన్నని, ఇప్పు డిదేం బుద్దని? ఏడ్డనీవోడ్లే ముసిల్దానికి ముసిటోడు పనికిరాడా పడుసోడే గావాల. ఇంక పడుసోడికి పడుచు పిల్లేటిసొత్తదిరా, ముసిల్దైతే అదే అన్ని సూత్రాలూ సెప్పేస్ది అని. అలాగ్గి ఈ ముసిరి ముండకి నేను పని కొచ్చేను కాదు గావాల. సిస్సీ! ఇశివాసగాతకు లాలు. ఇంత ఇసన్లు సేస్తా! ఇంత కేర్లేస్సా!'

బీటు గొడుగు నీడ ఎంకమ్మ కొంగు నీడ్లాగనిపించి చిచచిచలాడిపోయేడు. పీడి కిట్లో ఉన్న స్టాప్ బోర్డు దాని జుట్టు సిగనుకుని దాన్ని స్తంభానికేసి కొట్టేద్దా మనుకున్నాడు. నాలుగు రోడ్లనుంచీ వస్తున్న బస్సులకీ, కార్లకీ— వేటికీ లైనివ్వకుండా అరగంట నిలిపేసి తనంటే అందరికీ కేరుందని తృప్తిపడదా మనుకున్నాడు. ఎవడైనా సైకిలుమీద వెళ్ళిపోతూ లైనడక్కపోతే రాంగ్సైడ

— కొడవంటి కాశీపతిరావు



స్టేషన్కి కేసు బనాయించేద్దా మనుకున్నాడు.

అదిగో — అలాంటప్పుడే రఘూమ్మని సైకిలు తొక్కుకుంటూ వచ్చేస్తున్నాడు అతను.

* * *

చంద్రమౌళి స్టూడెంటు కాడు. ఒకప్పుడేమో? డిగ్రీ చేతిలో లేదు. ఇకముందేమో? నిరుద్యోగి కాడు. ఇప్పుడవునేమో? డిగ్రీ కోర్సు మూడేళ్ళూ కాలేజీలో పూర్తిచేసేడు. కాని, ఒక్క పరీక్షా పాసు కాలేదు. అయినా, ఇప్పటికీ స్టూడెంటులానే ఫోజు పెడతాడు. ఎప్పుడో డిగ్రీ వచ్చేసినట్టే మాట్లాడతాడు. తనతో చదువుకున్న వాళ్ళూ, తనకంటె చిన్నవాళ్ళూ ఉద్యోగాలు సంపాదించేస్తున్నారు. డిగ్రీలు కొట్టేస్తున్నారు.

'అదా? శుద్ధ దుబ్బుగాదండీ. పేస్తునా అడగండి అప్పచెప్పేస్తాడు. అంతేగాని, అడిగిందానికి జవాబు చెప్పరా అంటే తెల్లమొహం వేస్తాడు. ఈ సెంక్రటాప్పుగా దంటారా? పరీక్షకు వెళ్ళే ముందు వాడి జేబులు దడవండి. నాలుగు చీటీల్ని అవంటి, బాబూ! మీరేమి టంటారు? అప్పే, మనమా? పీక తెగ్గోసినా అంతే గాని, కాపీ కొడతాడుటండీ!'

తన చెల్లెలు తప్పు నిందిపోయి డిగ్రీ సంపాదించేసుకుంటే నాన్నగారు — "సిగ్గు లేదూ, టా నీకు? ఆడపిల్ల, అందులోనూ నీ కన్నా చిన్నది — అక్క బంగా చదువుకుంది. నిన్ను చూస్తే నాకే సిగ్గేస్తుంది. పైగా ఆ దేశా లోపాటి... ఆ షర్టుకు గుండీ లుంచుకుని పెట్టుకోకపోవడ మేమిటి? సీసాలో కొబ్బరినూనె సుంచుకుని తలకు రాసుక పోవడ మేమిటి" అంటూ దులిపేసేరు.

'ఆఁ నాన్నగారట్టి ఊరుకుండి పోయేను. ఆయన కేమిటి తెలుసు ఇప్పటి ఫేషన్లూ, ఇరవయ్యో శతాబ్దం ఫేంటూ, అంటి కత్తెర తలా పెట్టుకునే రోజు లెప్పుడో పోయాయని ఎందుకు తెలుసుకోరో? మారుతున్న కాలాన్నిబట్టి వాళ్ళు మారకపోతే పోయేరు — మారేవాళ్ళని పట్టుకుని ఎందుకు వెనక్కి లాగుతారో ఈ అభివృద్ధి నిరోధకులు నా కర్థం గావటం లేదండి. ఏమిటి నే చెప్పేది రైటంటారా, కాదంటారా?'

ఇలాంటి చంద్రమౌళికి అనేక చాలా చికాగ్గా ఉంది. బాంకులో కట్టమని ఇచ్చిన వందరూపాయిలూ పారేసినందుకు నాన్న కొట్టేంతవరకూ తిట్టేరని కాదు. అనేక రిలీజైన నటకిశోర సిక్సరు మార్నింగ్ షోలో త్రైవల్ హీరో పార్టీ వాళ్ళు వచ్చి స్క్రీన్ మీదికి చెప్పులూ, రాళ్ళూ విసి రినానా గల్లంతూ చేస్తేరట.

"అధ్యక్షుడి నయ్యుండి మార్నింగ్ షోకి రాలేకపోయానే అని ఫీలయి పోతూంటే ఇలాంటి వార్త తెచ్చేవేమిటి, గురూ? ఆ కేడీ గాడి పార్టీవాళ్ళు ఏం చూసుకుని విర్రవీగుతున్నారు? దమ్ము లుంటే మనతో రావాలి గాని ... హాలు ప్రొప్రయిటరు కెందుకు లాస్ తెస్తారు? ఏంటి, గురూ, నేం చెప్పింది న్యాయంగా లేదూ? మీరు చూస్తూ ఎందు కూరుకున్నారు? ఫిల్ము పట్టుకుని ఒక్కో నాయాల్ని బయటి కీడ్చి లేసేరా? అసలు సిక్సరు ప్రారంభంలో కొబ్బరికాయ కొట్టి హారతిమ్మన్నానూ ... చేసేరా ఆ పని? ఏమిటి, గురూ, అలా గంటావూ? నలుగురు సన్నా సెదవలు సినీమా కొచ్చే రని చూస్తూ ఊరుకుండిపోయేవా — నలుగురికీ నాలు క్కండు వెళ్ళ లిచ్చి కుందా? నే నుంటే ఇంతవరకూ రానిచ్చి వాణ్ణేమిటి ... ఊఁ ... నా బాబు మాంచి సైరుతో ఉన్నాడుగానీ... పద పద ... నువ్వు పద ... షో పడిలే వేళకి నే నొచ్చేస్తా."

సెక్రటేనైతే పమ్పించేసేడు గాని, బోనులో పులిలా గింగిలలాడిపోయేడు చంద్రమౌళి. నాన్నని తప్పుకుని సినీమా పడిలే వేళకి నాళ్ ఫీల్డుకెలా వెళ్ళడమో తెలియటం లేదు.

"అలాగ్గా నాలుగు గోడల మధ్యా ముడుకుల్లో తల పెట్టు క్కూచో పోతే సైకిలు మీద మరోసారి బాంకు వరకూ వెళ్ళి, ఎక్కడ పారేసేవో మరో సారి చూసుకురారాదూ?" అంటూ నాన్నగారే సందివ్వటంతో రిలీఫ్ వచ్చింది చంద్రమౌళికి. "అక్కడా ఇక్కడా తిర క్కుండా తొందరగా రా" అంటూ మరోసారి గర్జించేరు.

అంతే. బాంకుపనీ, పార్టీ పనీ ఆ అరగంటలోనే పూర్తి చేసుకోవాలను కున్నాడు చంద్రమౌళి. అదీ... సరిగ్గా అలాంటప్పుడు సైకిలు మీద రఘూమ్మని వెళుతున్నాడు అతను.

* * *

"ఏయ్ ... ఆగు" అంటూ గర్జించేడు పోలీ సెంకటసామి. కేక వినిపించింది, తప్పూ తెలిసొచ్చింది. అందుకే బండి లాగించేద్దా మనుకున్నాడు చంద్రమౌళి. కాని, ఖర్మకాలి అటూ ఇటూ నాటుబళ్ళు అడ్డం రావటంతో దొరికిపోయేడు.

"ఏటి నీ వెళ్తుంది రాంగు సైడు. అపుపట్నం లేదేంటి?" ఎంకమ్మ జుట్టు పట్టుకున్నట్టుగా హాండిల్ బార్ పట్టుకుని, 'ఏ మొగుడికాడ కెల్తున్నావ్' అన్నట్టు అడిగేడు ఎంకటసామి.

"చూళ్ళేదు." కేర్ లెస్గా ఓ కాలు కింద పెట్టి సైకిలు దిగకుండానే అన్నాడు చంద్రమౌళి. అతని కళ్ళలో నట కిశోరుడే నాట్యం చేస్తూంటే అష్టరాల్ ఎంకటసామిని కేర్ చేస్తాడా?

"సూడకపోతే రంకు సేస్తాం. సూస్తే కళ్ళు మూసి జెల్లకొట్టి మరీ రంకు సేస్తాం" అని ఎంకమ్మ గీరగా చెప్తే వేడెక్కి పోయినట్టు వేడెక్కి పోయేడు ఎంకటసామి. "ఏటి సూళ్ళేదు ... సూస్తే అబెట్టం మానిస్తావా. లేపోతే ఎళ్ళిపోతావా. అంతేగాని, సదూ కున్నోళ్ళు గదా ఓ రూలూ, రైమూ గ్రటా సూడకుండా రాంగ్ సైడ్ వెళ్ళి పోతే ప్రమాదాలు రావూ?"

"ఏమిటండీ పెద్ద చెబుతున్నారు? పెద్ద పెద్ద ఖూనీలు చేసేసి పెద్ద మనుష్యుల్లా చెలామణీ అయ్యే వాళ్ళది రాంగ్ సైడు కాదూ? జేబి ఫుల్ దగ్గరున్నంది బ్లేకు నమ్ముకుని బ్లేక్ మనీతో ఖుషీ చేసేవాళ్ళది రాంగ్ సైడు కాదూ? ఆడపిల్ల ఉద్యోగంకోసం వస్తే అందంగా మంచం మీదికి రమ్మనేవాళ్ళది రాంగ్ సైడు కాదూ? నా దంటండీ రాంగ్ సైడు? పెద్ద రూల్సు చెబుతున్నారు. ఏ ప్రభుత్వోద్యోగి రూలు ప్రకారం నడుస్తున్నారు — చెప్పండి?" నటకిశోరుడే తన నోటంట ఇన్ని డైలాగులు చెప్పించేడా అని ఆ నట కిశోరుడికి మనసులోనే హేట్సాఫ్ చెప్పు కున్నాడు చంద్రమౌళి.

కాని, సేనా తక్కువ తిన్న డను కున్నాడేమో ఎంకటసామి — "అయ్యన్నీ కోరుటులో సెప్పూగాని ... ఆ సైకి లక్కడెట్టేసి ... నీ పేరు చెబ్తావూ" అని వ్యంగ్యంగా అన్నాడు.

అప్పటికే ఆ వింత చూడ్డానికి ఆ వీటు చుట్టూ, ట్రాఫిక్ కూడా ఆగి పోయేట్టు నలుగురూ మూగేరు. చంద్రమౌళికి నటకిశోరుడూ, ఎంకట సామికి ఎంకమ్మా పూనేసేరు ఆ జనాన్ని చూడగానే. "నీ మామూలుకోసం...నాది రాంగ్ సైడంటావూ? చిల్లిగవ్వ ఇవ్వను. పద, కోర్టుకే పద. స్టూడెంట్సుతో అల్లరి పడితే ఎంత ప్రమాదమో రుచి చూపిస్తా. పద" అంటూ చంద్రమౌళి —

"ఏటీ కుర్రోడి నీలుగు ... తప్పుయి పోనాడంటే ఒగ్గినా? నాది రాంగ్ సైడంటా డేటి! అదేటి సెప్తుందో ఆడి కైనా తెలుస్తుందా అని ... దేనికైనా ఓ రూలుందా, లేదా అని. అంతా మిందే పాతంత్రంఅయితే ఒక ఆడ దొక మొగాణ్ణి, ఒక మొగా డొక ఆడదాన్ని నమ్ముకోడం దేనికి" అంటూ పోలీ సెంకటసామి.

వీళ్ళ మధ్య చేరిన నలుగురూ "పోనీండి, జమానుగారూ — స్టూడెంటు కుర్రోళ్ళు తగూ పెట్టుకో కూడదు. ఈ సారి కొగ్గేయండి" అని పోలీ సెంకట సామితోనూ, "ఏ టబ్బాయీ, పోలీ సోళ్ళు ఏటి? అళ్ళ కత్తికి రెండేపులా పదునే. తప్పుందంటే ఉంది, లేదంటే లేదు. ఎళ్ళెళ్ళు. నీ పని సూసుకో" అని చంద్రమౌళితోనూ సర్దేసి పంపేసారు.

సమాజమే రాంగ్ సైడు వెళుతూం దన్నంత సహజంగా ఆ నలుగురూ కావేసు ఆ ట్రాఫిక్కడ్డంగా అలానే కబుర్లాడు కొన్నారు. ★